నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం ఏప్రిల్ 04 , 2024 www.navatelangana.com

శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామంలో శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యాదవ సంఘం అధ్యక్షులు బైకానీ నాగరాజు డిమాండ్ చేశారు. ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పోలీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం భవనం రూ.5లక్షలతో మరమ్మతుల కోసం అప్పటి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గతేడాది అక్టోబర్ నెలలో ఎన్నికల ముందు శంకుస్థాపన చేయగా శిలాఫలకాన్ని బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ఇలా శిలాఫలకాన్ని పగలగొట్టడం సరైన చర్య కాదదన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో దుర్గం లింగస్వామి ,దాసరి ఐలయ్య, బైకాని నరసింహ ,ఆవుల నాగరాజు ,ఏర్పుల శ్రీశైలం తో పాటు పలువురు ఉన్నారు.

అపెక్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో శిష్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ



అపెక్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో శిష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 30 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకాగా ఐదుగురు గోల్డ్ మెడల్, ఐదుగురు సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఏ. హర్షిని, ఆర్. శ్రావ్యా, ఎన్. పూజిత్, ఎం జగతి, ఏ. జ్ఞాన శ్రీకర్ గోల్డ్ మెడల్ సాధించినట్లు, మేఘన, యశ్విత, రోహిత్, వినిత్, సాయి నిహారికలు సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసాపత్రాల అందించి ఆయనతో పాటు కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష అభినందించారు. ఇలాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులు సమయత్తం చేయడమే లక్ష్యమన్నారు.అభినందించిన వారిలో ఉపాధ్యాయులు ఉన్నారు.



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనుమతి పొందిన ఆయుధాలను పోలీస్ అధికారులు డిపాజిట్ చేయిస్తున్నారు. ఎన్నికల్లో ఆయుధ లైసెన్సు కలిగిన వ్యక్తులు వాటిని దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారులు ఆయుధ లైసెన్సును పొంది ఉన్నారు. వారందరి నుంచి ఆయుధాలను పోలీసులు డిపాజిట్ చేయిస్తున్నారు.

ఎన్నికల వేళ... ఆయుధాలు డిపాజిట్

- ఉమ్మడి జిల్లాలో 424 ఆయుధ లైసెన్సులు
- క్రిమినల్ కేసులు నమోదైతే లైసెన్సు రద్దు

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

కొంతమంది తమ రక్షణ కోసం ప్రభుత్వ అనుమతితో ఆయుధ లైసెన్సులు పొందారు. అవి తమ వెంట ఉంటే కొంతమేర శత్రువుల దాడి నుంచి రక్షించుకోవచ్చని వారి నమ్మకం. అందుకోసం పోలీస్ శాఖ నుంచి ఆయుధం కోసం లైసెన్సులు పొందారు. అందులో ఎక్కువగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రాజకీయ నాయకులు, వివిధ రకాల వ్యాపారులు, కొంతమంది ఉన్నత వ్యక్తులు ఆయుధ లైసెన్సులను పొందారు. వీరితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల భద్రత కోసం కూడా ఆయుధ లైసెన్సులను జారీచేశారు.

ఉమ్మడి జిల్లాలో 424 ఆయుధ లైసెన్సులు...

ఎన్నికల సమయం కావడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయుధాలు కలిగిన వారికి నోటీసులు ఇచ్చి వారి ఆయుధాలను డిపాజిట్ చేయిస్తున్నారు. అయితే వారిలో ప్రస్తుతం వారి ప్రాణానికి ముప్పు ఉందా లేదా అనే కోణంలో కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఎలాంటి ముప్పు లేకుంటే లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను కూడా పరిశీలిస్తున్నారు. ఎవరైనా ఆయుధాలను డిపాజిట్ చేయని పక్షంలో వారి లైసెన్సులను రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 424 ఆయుధ లైసెన్సులు జారీ అయినట్లు సమాచారం. కొంతమంది వ్యక్తులు ఐదు ఆయుధ లైసెన్సులను కూడా పొందారు. ఇంకా కొంతమంది ఆయుధాల లైసెన్సుల కోసం దరఖాస్తులను చేసుకున్నారు. అవి పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

క్రిమినల్ కేసులు నమోదైతే లైసెన్సు రద్దు...

ఆయుధ లైసెన్సు కలిగిన వ్యక్తులపై ఏదైనా సందర్భంలో క్రిమినల్ కేసులు నమోదైతే వారికి ఆయుధ లైసెన్సును రద్దు చేయనున్నారు. అంతేకాకుండా ఆయుధాన్ని అనవసరంగా ఉపయోగించినా రద్దు చేసే అవకాశాలు ఉన్నాయి. అనుమతి పొందిన ప్రాంతం కంటే ఇతర ప్రాంతాల్లో ఆయుధంతో సంచరించినా లైసెన్సును రద్దు చేసే అవకాశం ఉంటుంది.

ఆయుధ లైసెన్సు పొందేందుకు...

ఆయుధ లైసెన్సు పొందాలంటే అందుకు కారణాలు చూపించాల్సి ఉంటుంది. ముఖ్యంగా లైసెన్సు కోసం దరఖాస్తు చేసే వ్యక్తికి మావోయిస్టులు, సంఘ విద్రోహ శక్తులు, ఇతరుల నుంచి ప్రాణహాని ఉంటే వారికి ఆయుధ లైసెన్సును మంజూరు చేస్తారు. అంతేకాకుండా రాజకీయంగా ప్రత్యర్థి పార్టీల నుంచి ముప్పు ఉన్నా, ఎక్కువ మొత్తంలో నగదును వెంట తీసుకెళ్లే వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల ఆస్తుల కోసం ఆయుధ లైసెన్సులను జారీ చేయనున్నారు. ఆయుధం అవసరం ఉన్న వారు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే దానిని జిల్లా ఎస్పీ నుంచి క్షేత్ర స్థాయి పోలీస్ అధికారి వరకు పూర్తి స్థాయిలో విచారణ చేసి లైసెన్సును జారీ చేస్తారు. లైసెన్సు పొందిన వ్యక్తులు ప్రతి మూడేళ్లకోసారి రెన్యువల్ చేయించు కోవాల్సి ఉంది. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకోసారి పోలీసులు లైసెన్సుల గడువును పరిశీలిస్తుంటారు. రిటైర్డ్ అయిన మిలటరీ ఉద్యోగులకు జీవనోపాధి కోసం కూడా ఆయుధ లైసెన్సును జారీ చేస్తున్నారు. ఒక లైసెన్సుపై మూడు ఆయుధాలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. ఆయుధాలు విక్రయించే అనుమతి కలిగిన దుకాణాల్లో పిస్టల్, రివాల్వర్, ఇతర ఆయుధాలను కొనుగోలు చేసి వాటి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాల్సి ఉంది.

ఆయుధాలను డిపాజిట్ చేయిస్తున్నాం...

ఎస్పీ చందనా దీప్తి



జిల్లాలో పోలీసుల అనుమతి పొంది ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేయిస్తున్నాం. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ముందస్తుగా ఆయుధాలను డిపాజిట్ చేస్తున్నాం. ఇప్పటికే ఆయుధ లైసెన్సు కలిగిన వారికి సమాచారమిచ్చాం. నల్లగొండ జిల్లాలో 190 ఆయుధ లైసెన్సులు కలిగి ఉండగా ఇప్పటి వరకు 166 ఆయుధాలు డిపాజిట్ అయ్యాయి. ఆయుధాలను డిపాజిట్ చేయని వారి లైసెన్సులను రద్దు చేయనున్నాం. ఎన్నికల్లో ఎవరైనా అనుమతులు లేకుండా ఆయుధాలను వెంట పెట్టుకొని తిరిగినా, ఉపయోగించినా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

ఎకరానికి రూ.25 వేల పంట నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



కరువుతో వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ వడ్లను సకాలంలో కొనడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ యాసంగి నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు కూడా చెల్లించాలన్నారు. కొన్నిచోట్ల మిల్లర్లు తగిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదని అన్నారు. అలా కొనుగోలు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వరి పంట తో పాటు పండ్ల తోటలు కూడా ఎండిపోతున్నాయని చెప్పారు. రెవిన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల సంబంధిత అధికారులతో టీంలు ఏర్పాటు చేసి ఎండిపోయిన పండ్ల తోటలను అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు పని ప్రదేశంలో మంచినీటి తోపాటు మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి ప్రారంభం కాకముందే అక్కడక్కడ మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని, మంచినీటి ఎద్దడి నివారణకు సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేస్తున్నారని అలాగే ఏఎంఆర్పి, వరద కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విషజ్వరాలు కొన్ని గ్రామాలలో వచ్చాయని గుర్తు చేశారు. ఆ గ్రామాలలో ప్రభుత్వం వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించి కావలసిన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిహెచ్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్టు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరఫునబిజెపి అధికార ప్రతినిధి లింగస్వామి, కాంగ్రెస్ ప్రతినిధి జూలకంటి సైదిరెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా,ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యారాశ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే మట్టిలో కల్పుతాం

- మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం
- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మర్చాలని చూస్తే మట్టిలో కల్పుతామని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా డిఈవో ఆఫీస్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి అనంతరం మాట్లాడారు. జీవించే హక్కు, మాట్లాడే స్వేచ్ఛ కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు పాలనలో ప్రజలను కులాలుగా, మతాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను సహజ వనరులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు. కార్పొరేట్ ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల పేద, ధనిక వర్గాల మధ్య రోజు రోజుకి దూరం పెరుగుతుందన్నారు. ఆహార అలవాట్లపై జాతీయవాదం పేరుతో దళిత మైనారిటి వర్గాలపై జరిగిన దాడులనుండి మణిపూర్‌లో గిరిజన మహిళను వివస్త్రను చేసిన సంఘటన వరకు రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తునే ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను చేపడుతున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులు అందరూ రాజకీయాలకతీతంగా మద్దతు తెలిపి రాజ్యాంగ రక్షణలో భాగస్వాములు కావాలని ఏప్రిల్ 8 న హైదరాబాద్ లో జరిగే ముగింపు రాజ్యాంగ రక్షణ యాత్ర సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, జై భీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ అసాది పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వెన్న రాజు, బుట్టి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బోగరి విజయ్, నాగరాజు, జిల్లా నాయకులు యాదగిరి, వినయ్, తెలగమల్ల మురళి, చింతపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-నిడమనూరు

ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు,బావులు ఇంకిపోవడంతో ఎంతో కష్టపడి రైతులు సాగుచేసిన వరి పొలాలు పత్తి చేలు ఎండిపోయాయన్నారు.రైతులు ఒక్కో ఎకరాకు 25 వేల రూపాయలు ఖర్చు చేసి సాగు చేస్తే వర్షాభావ పరిస్థితులు కారణంగా నీళ్ల లేక ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంటలు ఎండిపోయి పూర్తిగా నష్టపోయిన రైతాంగాన్ని వ్యవసాయ అధికారులు గ్రామాలలో కరువు పర్యటనలు చేసి ఎకరాకు 20వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల వాగులు,చెరువులు, కుంటలు, బోర్లు ఎండిపోయాయని పండ్ల తోటలు పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు.ఎస్సెల్బీసీ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి అన్ని చెరువులను నింపి గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అక్రమ దోపిడీలను అరికట్టి రైతులకు మద్దతుధర చెల్లించే విధంగా చూడాలని,రైతులను ఇబ్బందులకు గురి చేసే రైస్ మిల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండలకార్యదర్శి కందుకూరి కోటేశ్, వింజమూరు శివ, పుల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది.ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం... గుర్రంపోడు మండలం శాకాజిపురం గ్రామానికి చెందిన శిరబోయిన లింగయ్య(55) నాగార్జునసాగర్ నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కి కొండమల్లేపల్లికి వస్తుండగా మార్గమధ్యలో గల కొండమల్లేపల్లి బైపాస్ వద్దకు రాగానే ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కకు ఆపడంతో లింగయ్య మూత్ర విసర్జన చేసేందుకు కోసం రోడ్డు దాటుతుండగా అదే సమయంలో సాగర్ వైపు నుంచి ఏపీ 04 టి డబ్ల్యూ 6228 నెంబర్ గల లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది.దీంతో లింగయ్య తల, కాలు నుజ్జునుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని కుమారుడు వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వీఎల్ అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వైస్ ఎంపీపీ అవ్వారు గీత, ఎంపీటీసీలు హాజరవుతున్నట్టు తెలిపారు.అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.

12 న సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-చండూరు

చండూరు, గట్టుప్పల్ మండలాల సంబంధించిన సిపిఎం ముఖ్య కార్యకర్తలు జనరల్ బాడీ సమావేశం ఈ నెల 12న నేల మండల కేంద్రంలో జరగనట్లు చండూరు సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేష్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం హాజరుకానున్నారు.ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల గ్రామ, మండల బాధ్యులు హాజరు కావాలన్నారు.

హరితహారం మొక్కలు అగ్గిపాలు

- నిప్పుపెట్టడం తో కాలిపోయిన చెట్లు
- లోపించిన పర్యవేక్షణ
- పెద్దగూడెంలో 50 చెట్ల కాలిపోయిన వైనం

నవతెలంగాణ -పెద్దవూర



రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు గత ప్రభుత్వం చుట్టిన హరితహారం పథకం అభాసుపాలవుతోంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పచ్చదనం పెంపులో కీలకంగా మారాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపంతో హరితహారం నిర్వీర్యమవుతోంది. నాటిన మొక్కలు కొంత మంది రైతుల నిర్లక్ష్యం కారణంగా రోడ్ల వెంట ఉన్న పెద్ద చెట్లు, వృక్షాలు కాలి బూడిద అవుతున్నాయి. మండలంలోని పెద్దగూడెం గ్రామంలో రహదారికిరువైపులా రూ. లక్షలు వెచ్చించి మొక్కలను నాటి పెంచారు.కొంత మంది రైతులు నిప్పు పెట్టడంతో 50 మొక్కలకు పైగా కాలిపోయాయి. దీంతో రూ. లక్షల నిధులు వృథా అయ్యాయి.

లక్ష్యం నీరుగారుతోంది..?

సాగర్ నియోజకవర్గంలోని పోతునూరు,పులిచర్ల, చలకుర్తి,కుంకుడు చెట్టు తండా, కొత్తలూరు కు వెళ్లే రోడ్ల వెంట గ్రామాల్లోవందల సంఖ్యలో హరితహారం చెట్లు పెంచారు.సరైన ప్రణాళికలు లేకపోవడంతో రోడ్ల వెంట విద్యుత్తు తీగల కింద నాటారు. ఏపుగా పెరగగానే విద్యుత్తు సమస్య తలెత్తుతుందని కొమ్మలు, చెట్లను నరికివేస్తున్నారు. ఈదురుగాలులు, వర్షాలకు చెట్లు విరిగి విద్యుత్తు తీగలపై పడుతున్నాయని వాటిని నరికి వేస్తున్నారు.

ప్రత్యేకాధికారులు దృష్టిపెడితేనే

సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన రావడంతో వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోరాట చరిత్రను తలుచుకుంటే గుర్తుకొచ్చేది దొడ్డి కొమరయ్యే

- బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు

నవతెలంగాణ-నల్గొండటౌన్



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తలుచుకుంటే ముందుగా గుర్తుకు వచ్చేది దొడ్డి కొమురయ్య అని 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని 12వ బెటాలియన్ జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆయన మొదటగా విసునూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి అని ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని తెలిపారు. కొమరయ్య తక్కువ కాలం జీవించి ఉన్నా ఆయన ఘనకీర్తి ఇప్పటిదాకా మనం తలుచుకునే విధంగా ఆయన ధైర్య సాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సి హెచ్ ఆంజనేయ రెడ్డి, కె.వి రవిచంద్ర, మెడికల్ ఆఫీసర్ ఆర్ షర్మిళాదేవి, ఆర్.ఐ.లు ఆర్.ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలో అమరవీరుల స్థూపం దగ్గర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి బుధవారం ఘనంగా నివాళులర్పించారు బీసీ జేఏసీ నాయకులు డివిజన్ యాదవ్‌సంఘం కార్యదర్శి చేగొండి మురళియాదవ్, మలికంటి వెంకటయ్య మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, కుమ్మరి కుంట సుధాకర్, చారి, జ్వాలా సురేష్‌యాదవ్, నాయుడు, గంగరాజు, అంజియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం



ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని డీపీఎం D. మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆకారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 175 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేని, రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులను గుర్తించేందుకు ఐరిష్ కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా లిఫ్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం జానకి, మార్కెటింగ్ సీఆర్ శాంత, సీసీ బాలు, వీబీకే గీత, ఇంద్రకంటి పద్మ, రైతులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం మోహన్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని నోముల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రానికి తీసుకొచ్చే ధాన్యంలో తగిన తేమశాతం ఉండాలని తాలు, చెత్త లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి నరహరి, సిసి కొండమట్టయ్య, మార్కెటింగ్ ఎస్ఆర్పి శాంత, వివో ఏలు ఏలిజాల తారకమ్మ, యలమకంటి సంధ్య, భూలక్ష్మి పాల్గొన్నారు.



స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించండి

నవతెలంగాణ-నకిరేకల్

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఉత్పత్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టైలరింగ్ అండ్ బ్యూటీ పార్లర్ దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్‌లో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని 9వ వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా భోజనం, కూరగాయల తయారీలలో నాణ్యత పాటించాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని నిత్యం పరిశుభ్రంగా వంట చేయాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు . ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలని అన్నారు .

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామం నిరుపేద కుటుంబాలకు చెందిన ఆలకుంట్ల ఇద్దమ్మ, ఆలకుంట్ల నరేష్ ఇటీవల మృతి చెందారు. బుధవారం బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు తన ప్రతినిధుల ద్వారా ఇరు కుటుంబాలకు రూ. 5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో కొనుగోలుకేంద్రాలు ప్రారంభం: కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ధాన్యం కొనుగోలకేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు అరబెట్టి ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు సలహాలు, సందేశాలు కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో రైతుల సలహాలు, సందేశాలపై నివృత్తి చేయడం జరుగుతుందన్నారు.కంట్రోల్ రూమ్ నెం. 6281492368 కి కాల్ చేయాలని తెలిపారు. ధాన్యం కేంద్రాల్లో వేసవి దృష్ట్యా రైతులు, హమాలీలకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. కేంద్రాల్లో టార్పాలిన్, పాడి క్లినర్స్, తేమశాతం మిషన్లు అన్ని సరిపడ ఉన్నాయని తెలిపారు. గన్ని బ్యాగులు ప్రస్తుతం 39,33, 501 ఉన్నాయని మరో 49,38,899 బ్యాగులు ఇండెంట్ పెట్టామని జిల్లాకు త్వరలో అందనున్నట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 3,54, 896 మెట్రిక్‌టన్నుల వరి ధాన్యం వచ్చే అంచనా ఉందని ఆదిశగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఏ రకం ప్రతి క్వింటాకి రూ. 2203/ అలాగే సాధారణ రకానికి రూ. 2183 చెల్లిస్తున్నట్లు తెలిపారు.

శ్మశానవాటికకు కాంపౌండ్‌వాల్ నిర్మించాలని వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల కేంద్రంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని దళితుల శ్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి నేరేడుచర్ల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరి భార్గవ సైదులు హుజూర్‌గర్‌లోని మంత్రి నివాసంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన 200 కుటుంబాల మాదిగల శ్మశానభూమికి రక్షణ కల్పించి హద్దురాళ్లతో కాంపౌండ్‌వాల్ నిర్మించి, భూమిని పరిరక్షించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కందుల మురళి, వల్దాసు వేణు, కొత్తపల్లి ఏసు, సిద్ధపంగా సైదులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె, సిద్ధపంగ మట్టయ్య ఉన్నారు.

దేశ భవిష్యత్‌కు ఎంపీ ఎన్నికలే కీలకం

- 6న తుక్కుగుడలో జరిగే సభను జయప్రదం చేయండి
- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ
- 14 సీట్లు గెలవబోతున్నాం
- భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల్లో తిరిగి మోడీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందని దేశ భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ని గెలిపించాలని నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక కాంగ్రెస్‌జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.75 ఏండ్ల స్వాతంత్ర్యం అనంతరం మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య మూలలను నాశనం చేస్తున్న మోడీ పార్లమెంట్ వ్యవస్థలను మీడియాను బలహీనపరిచారన్నారు.ప్రతిపక్షాలను దర్యాప్తు సంస్థలతో ఇబ్బందిపెడుతూ సీఎంలను జైలుకు పంపుతున్నారని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ అకౌంట్స్‌ను ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారని బీజేపీపై మండిపడ్డారు.దేశ వ్యాప్తంగా బీజేపీని ఓడగొడితేనే దేశంలో స్వేచ్ఛ మిగులుతుందని విజ్ఞప్తి చేశారు.బీజేపీ ప్రజలను మతపరంగా విడదీసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ప్రజల అవసరాలను బీజేపీ పట్టించుకోవడంలేదన్నారు.కొత్త ఉద్యోగాలు లేకపోగా ఉన్నా ఉద్యోగాలు పోతున్నాయని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతుల ఆదాయం సగానికి పడిపోయిందన్నారు.అందరికి ఇళ్ళు లేవని ఆవేదన వ్యక్తంచేశారు.విభజన చట్టంలో ఉన్న కోచ్ ఫేక్టరీ , ట్రైబల్ యూనివర్సిటీ లేదని బయ్యారం,ఐటీఐఆర్‌ను రద్దు చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసింది శూన్యమన్నారు.6న తుక్కుగుడలో జరిగే కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారసభను విజయవంతం చేయాలని కోరారు.సభకు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే హాజరుకానున్నారని తెలిపారు.తెలంగాణవ్యాప్తంగా లక్షలాది కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్లమెంట్ మేనిఫెస్టో విడుదల చేయడం



జరుగుతుందని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి 50 వేల మంది హాజరు కావాలని కోరారు.లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. తప్పకుండా తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, సీనియర్ నాయకుడు చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు చింతమల్ల రమేష్,నరేందర్‌నాయుడు, గండూరి రమేష్,శబరి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆధార్ సేవలు

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఆధార్ అప్‌డేట్ సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజల ందరూ వినియోగించు కోవాలని నేరేడుచర్ల ఎస్ఐ అజ్మీర రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని పోస్టా ఫీస్‌లో ఆయన ఆధార్‌సేవలను వినియోగించు కున్నారు..ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ అధికారులు వీరారెడ్డి, దయాకర్,ఆధార్ సెంటర్ నిర్వాహకుడు సురేష్, పోస్టాఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రీతంను కలిసిన ఎస్సీ సెల్ మండల నాయకులు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతమ్‌ను బుధవారం ఎస్సీ సెల్ మండలకమిటీ నాయకులు బుధవారం గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.



శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపు తున్నానని,తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత వాసినైనా తనకు చైర్మెన్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్,కొమ్ము జోహార్,మాచర్ల అనిల్, తడకమల్ల పరుశరామ్, మిరియాల నాగన్న, కలకోట్ల మల్లేష్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలందరూ సహకరించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని పట్టణ సీఐ రాము అన్నారు.బుధవారం పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి రంగా థియేటర్,సూర్యాపేట రోడ్డు వరకు కేంద్ర పోలీసుబలగాలు సీఐఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు.అనంతరం రంగాథియేటర్ ఆవరణలో ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు తగిన సలహాలు, సూచనలు చేశారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి,ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటిలో సమన్యాయం పాటించాలి



నవతెలంగాణ-మునగాల

తాగునీటి విషయంలో ప్రభుత్వం సమన్యాయం పాటించి ప్రజలందరికీ మంచి నీరందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.బుధవారం సాగర్ ఎడమ కాల్వ నీటిని పరిశీలించి మాట్లాడారు.నాగార్జునసాగర్ నీటిని ఎడమకాలువ ద్వారా నిర్బంధంగా పోలీసులు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్బంధంగా పాలేరుకు తరలించటం సరియైందికా దన్నారు.తక్షణమే యుద్ధప్రాతిపదికన పాలేరుతో పాటు సూర్యాపేట జిల్లాలోని సాగర్ ఎడమ కాలువపై ఆధారపడిన గ్రామాల్లో సాగర్ నీటితో చెరువులు కుంటలు వెంటనే నింపాలని సూచించారు.సూర్యాపేట జిల్లాలో సాగర్ కాల్వపై ఆధారపడి రైతులు వేసం గిలో పంటలు సాగు చేశారు.వేసిన పంటలు నీరు లేక పొట్టదశలోనే ఎండిపోయాయని గుర్తుచేశారు.పంటలు పండ క తాగేందుకు మంచినీరు లేక గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజలు కరువుతో అల్లాడుతున్న ప్రభుత్వం ప ట్టించుకో పోవడం శోచనీయమన్నారు. పాలేరుకు నీటిని తరలింపులో ఎన్ఎస్‌పీ అధికారులు పక్షపాతంగా వ్యవ హరిస్తున్నారని విమర్శించారు.జిల్లాలోని సాగర్ ఎడమ కాలువ ప్రాంత రైతాంగంపై చవితి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు.వెంటనే నీటి పారుదల శాఖ మం త్రి జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ పరిధిలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఉన్న గ్రామాలతో పాటు పెన్‌పహాడ్ మండలంలోని లిఫ్ట్ ఆధారిత గ్రామాల్లో చెరువులు,కుంటలు నింపి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలు రైతాంగం ప్రత్యక్ష పోరాటలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామ కృష్ణారెడ్డి, రాపోలు సూర్యనారాయణ,కిన్నెర వెంకన్న, నారసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్‌పోస్ట్‌లలో గట్టి నిఘా పెంచాలన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్. లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి మాట్లాడారు.బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు రూ. 5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు జరిగే వాటిపై అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలన్నారు.రోజువారీ నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములు నిరంతరం ముమ్మరతనిఖీలు చేయాలని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే అందచేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ టీమ్స్ అక్రమ మద్యం సీజింగ్ చేయుటకు తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. లిక్కర్ తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నల్ల బెల్లం, బెల్టు షాపుల నిర్వహణ కట్టడి చేయాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్ ,ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు.పట్టుకున్న అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులకు బాధితులు ఆధారాలు చూపితే గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తదుపరి 24 గంటలలోపు అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని , జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ.134.11 లక్షలు, మద్యం 8413.75 లీటర్ల విలువ రూ. 33.39 లక్షలు, పది వాహనాల విలువ రూ.2.32 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ. 113.63 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ. 70.28 లక్షలు మొత్తం 353.73 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మానాయక్,డీఎఫ్ఓ సతీష్ కుమార్,ఇన్‌కం టాక్స్ అధికారి, డీసీఓ పద్మ, లీడ్‌బ్యాంకు మేనేజర్ బాపూజీ, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలపరిధిలోని ఐలాపురం, బద్యతండ, తుల్జారావు పేట, కుడకుడ, దురాజ్‌పల్లి, తిమ్మాపురం, మోదిన్‌పురం, వాల్య తండా,రోళ్ళ బండ తండా,లక్ష్మీనాయక్‌తండా, అక్కలదేవిగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిమాట్లాడారు. పలు కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఏపీఎం రాంబాబు, ఆర్ఐ శ్రీను,సీసీ వెంకన్న,పార్వతి, నీలమ్మ, రేణుక, సోమని, నాగేశ్వరరావు, శ్రీను, నాగు, సురేష్, కృష్ణ, లింగ, లాలు, చాంప్ల, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనతోనే విజయం సాధ్యం

నవతెలంగాణ-నేరేడుచర్ల

లక్ష్యసాధన తోనే విజయం సాధ్యం అవుతుందని నేరేడుచర్ల శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అల్క సైదిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన 15 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి కొలువుల రారాజు రమావత్ మధుసూదన్ ను పాఠశాలలో అభినందించిన సందర్భంగా మాట్లాడారు.ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి పట్టుదల క్రమశిక్షణ కృషితో ఏదైనా సాధించవచ్చున్నారు. ప్రతి విద్యార్థి రమావత్ మధు



సూదన్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిర పడాలన్నారు.మధుసూదన్ మాట్లాడుతూ పాఠశాలలో నేర్పిన క్రమశిక్షణ చదువు, తాను ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించడానికి దోహదపడిందన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జానకిరాములు, జనార్దన్, నాగప్రసాద్, యాకూబ్, ఆదినారాయణ, రాము, రవీందర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, నాగరాజు, నాగేంద్రబాబు, నాగలక్ష్మి ,సత్య, సుజాత ,అనిత ,వీణ, కవిత, స్వప్న, నర్మదా, మాధవి, సంతు శ్రీ, సైదాబీ, అపర్ణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం ఆధ్వర్యంలో మంత్రికి జీమెయిల్

నవతెలంగాణ-మునగాల

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జీమెయిల్ పంపించారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య మాట్లాడుతూ ఎండాకాలంలో తాగునీటి సమ స్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఏడాది వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటిపోయాయని తెలిపారు. మండలంలోని సాగర్ ఆయకట్టు గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు



అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని చెప్పారు.పశువులకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు.తాగునీటి కొరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్ట్‌ల ద్వారా చెరువులు,కుంటలను నింపి సమస్యను పరిష్కరించాలని సూచించారు. వెంటనే కరెంట్ కనెక్షన్ ఇచ్చి లిఫ్టులను నడిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, నాయకులు బోళ్ల కృష్ణారెడ్డి, సుంకరి పిచ్చయ్య, వీరబోయిన వెంకన్నమండవ వెంకటాద్రి, బచ్చలకూర స్వరాజ్యం,బట్టు నాగయ్, మామిడి గోపయ్య పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

కోదాడరూరల్ :సాగర్ నీటితో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని చెరువులు, కుంటలు నింపాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వీధి చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-మద్దిరాల

నూతనకల్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మద్దిరాల మండలకేంద్రంలోని చిరు వ్యాపారులకు ఎండ నుండి రక్షణార్థం గొడుగులను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ నాగుల్‌మీరా, కార్యదర్శి లయన్ ఏలేటి నారాయణరెడ్డి, కోశాధికారి బందు కృష్ణయ్య, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకటరెడ్డి, లయన్ నాగం సుధీర్‌రెడ్డి, లయన్ షేక్ యాకూబ్‌అలీ, ఎంపీటీసీ మార్తా అనిత కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వెటర్నరీ ప్రభుత్వ వైద్యశాలలో మందుల కొరత

- లబోదిబోమంటున్న పాడి రైతులు
- వేధిస్తున్న సిబ్బంది కొరత

నవతెలంగాణ-చిలుకూరు

వెటర్నరీ ప్రభుత్వ వైద్యశాలలో మందులు అందుబాటులో లేక పశువుల రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. తమ పశువులు రోగాల బారిన పడితే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే ఒక్క ఇంజక్షన్ సూదులు గోలీలు కానీ లేవని ప్రైవేట్ మందుల షాపులలో మందులు రాసిస్తాం తెచ్చుకుంటే ట్రీట్మెంట్ ఇస్తామని దాక్టర్లు అంటున్నారని పలు గ్రామాల పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామే మందులు కొనుకొచ్చు కుంటున్నా మంటూ పేరుకే ప్రభుత్వ వైద్యశాలలు ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసేది ఏమీ లేదని పశువుల రైతులు పలు రకాలుగా వాదనలు చేస్తున్నారు.

మండలంలోని 17 గ్రామాలలో మండలకేంద్రమైన చిలుకూరు,రామాపురం గ్రామాల్లో రెండు ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నాయి చిలుకూరు వైద్యశాల కింద సబ్ సెంటర్లుగా నారాయణపురం బేతవోలు గ్రామాలు ఉన్నాయి. మండలకేంద్రమైన పశు వైద్యశాలలో సబ్‌సెంటర్లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది.మండల డాక్టర్ అసిస్టెంట్ డాక్టర్,అటెండర్ తప్ప సిబ్బంది లేకపోవడం ఇబ్బందికరంగా ఉన్నది .వైద్యశాలకు నెలకు 1000 నుండి 1200 వరకు కేసులు సంవత్సరానికి లక్షా ఇరవై వేల కేసులు వస్తుండడంతో డాక్టర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా గోపాలమిత్రులు ఆరుగురు ఉండడంతో వారి సహాయ సహకారాలు తీసుకుంటూ సాధ్యమైనంతవరకు పశువులకు వైద్యం అందిస్తున్న పరిస్థితి ఉంది..ప్రభుత్వం నుండి ప్రతి మండలానికి మందుల కొరకు వెటర్నరీ వైద్యశాలకు సంవత్సరానికి లక్ష ఇరవై వేల రూపాయలు సబ్ సెంటర్లకు సంవత్సరానికి 60 వేల రూపాయలు మంజూరు కావడంతో మందులు సరిపోక మందుల కొరత తీవ్రంగా ఉంది.మండల వ్యాప్తంగా గేదెలు 12000, ఆవులు 11000, గొర్రెలు మేకలు కలిపి 14000 ఉండడంతో సరైన డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో తమ పశువులు తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ల కొరతతో ఇబ్బందులు పడుతుంటే పైస్థాయి వెటర్నరీ డాక్టర్లు గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మండలస్థాయి డాక్టర్లకు ఎలక్షన్ డ్యూటీలు వేయడంతో మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కట్టెబోయిన మహేష్ గేదె డెలివరీ కాలేక డాక్టర్లు అందుబాటులో లేక చనిపోయినది.గ్రామాలలో ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో పశువులు ఉంటే డాక్టర్లకు ఎలక్షన్ డ్యూటీలు వేయడం వలన తమ పశువులకు ఇబ్బందికరంగా మారిందని కొన్నిచోట్ల తమ పశువులు చనిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి వెటర్నరీ డాక్టర్లకు ఎలక్షన్ డ్యూటీకి ఎటువంటి సంబంధం లేకుండా చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కూడా చేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలంటున్నారు. ప్రైవేట్ మందుల షాపులలో మందులు కొని తెచ్చుకోవాలంటే వంద రూపాయలు అయ్యే ఇంజక్షన్ 200 రూపాయలుగా కొనుగోలు చేయడంతో ఇప్పుడున్న పరిస్థితులలో తీవ్రంగా నష్టపోతున్నారు. పశువులు కూడా మనుషులతో సమానంగా భావించి వెటర్నరీ వైద్యశాలలో బడ్జెట్ పెంచి మందులు సరిపడేలా ఉండేలా చూడాలని, సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు



రైతులు చెప్పినవన్నీ వాస్తవాలే
వెటర్నరీ డాక్టర్ వీరారెడ్డి

పశువుల రైతులు పైన చెప్పినవన్నీ వాస్తవాలే.ప్రభుత్వం సంవత్సరానికి రూ.1.20లక్షలను నాలుగు కోటర్లుగా విభజించి ఒక్క కోటరకు రూ.30 వేల చొప్పున పంపిస్తున్నారు.మందులు సరిపోవడం లేదు. నెలకు 1200కేసులు వస్తున్నందున మూడు నెలలకు 36 వేల కేసులకు రూ.30 వేలు సరిపోవడం లేదు.విషయాన్ని పై స్థాయి అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తా.

'ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోండి'

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని,ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని ఏపీఎం పాడిశెట్టి నర్సయ్య కోరారు.బుధవారం మండలపరిధిలోని గుడితండ,సంగెం,అన్నారం, కొత్తగూడెం,దేవునిగుట్టతండా,మంచ్య తండా,బండరామారం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు నాణ్యమైనధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ 2203, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీసీలు గడ్డంగిరి,నర్సింగ్‌నాయక్ పలుధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,వీవీకేలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...



అర్వపల్లిలో..

అర్వపల్లి : రైతులు కొనుగోలుకేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి సరైన మద్దతుధరను పొందాలని మండల తహసీల్దార్ జే శ్రీనివాసులు అన్నారు.మండలపరిధిలోని పర్సాయపల్లి, కాసర్లపహాడ్ సూర్యనాయక్‌తండా, తిమ్మాపురం,ఉయ్యాలవాడ ,వేల్పుచర్ల, కుంచమర్తి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేశ్, ఏసీలు నగేష్, పద్మ, మండల వ్యవసాయ అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి,ఏఈఓలు శోభారాణి,సత్యం, కొరపిడత ఐలయ్య భరత్‌రెడ్డి, సోమయ్య ,భద్రారెడ్డి, కుంభం అండాలు, నూర్జహాన్, సునీత, చంద్రకళ, స్వరాజ్యం, సుజాతర, సైదులు, శంకర్, రైతులు పాల్గొన్నారు.

పదిన్నర వరకే ఉపాధిపనులు చేయించాలి

నవతెలంగాణ-మునగాల

ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉపాధి హామీ కూలీలను10:30గంటలకే ఇంటికి పంపించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు,మాజీ వార్డుసభ్యులు దేవరం శ్రీనివాస్‌రెడ్డి కోరారు.బుధవారం మునగాలలో ఉపాధిహామీ పనులలో కూలీలు పడే ఇబ్బందులను ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీలకు క్షేత్రస్థాయిలో చూపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలు పనిచేస్తున్న చోట ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని కూలీలను మధ్యాహ్నం 12 గంటల వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేయిస్తూనే ఉన్నారని తెలిపారు.ఫలితంగా ఎండ తీవ్రత ఎక్కువై వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు.పనిచేసే ప్రదే శంలో టెంట్లు,తాగునీరు సౌకర్యం లేక కూలీలు తిప్పలు పడుతున్నారని తెలి పారు.కూలీలు పనికి వెళ్లకుంటే వారి జాబ్‌కార్డులు రద్దవుతాయని సిబ్బంది కూలీలను భయపెడు తున్నారని చెప్పారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, యూనియన్ అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాలు సాధించుకోవడమేనన్నారు. ఎన్నోఏండ్లుగా అనేకమంది ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదె రాము, సీనియర్ జర్నలిస్ట్ జే.నరేందర్, అలుగూరి హరినాథ్, ఆవుల మల్లికార్జున్,లంకెల దశరథరెడ్డి, మేకపోతులవెంకటేశ్వర్లు, జూలూరువీరభద్రం, కోటరాంబాబు, పగడాలవాసు,చల్లిగంటి దాము,మురళి, దాచేపల్లి సతీష్, లావుడియా రమేష్, చారుగుండ్ల అజయ్, షేక్ శంషుద్దీన్, పల్లపు శ్రీనివాస్, గంధం రాము సలిగంటి నాగరాజు, వెలిశాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

వరిక్వింటాకు రూ.3200 గిట్టుబాటు ధర చెల్లించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వరికి గిట్టుబాటు ధర క్వింటాకు 3200 చెల్లించినప్పుడే నిజమైన రైతుకు లబ్ధి చేకూరుతుందని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్,న్యాయవాది ఎల్.భద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఎలా?అనే అంశం మీద సూర్యాపేట అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మూడు సమావేశాల్లో విస్తృతంగా చర్చించి ప్రభుత్వానికి కొన్ని సూచనలు అందజేస్తున్నామన్నారు.వేసవిలోనే ప్రభుత్వం ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహిం చాలన్నారు. వేసవిలోనే రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. సేంద్రియ ఎరువులను ప్రభుత్వమే తయారు చేసి,ఉచితంగా రైతులకు పంపిణీ చేసి భూసారాన్ని కాపాడాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ వేదిక కో-కన్వీనర్ రేపాకలింగయ్య, ఏఐటీయూసీ నాయకులు దంతాల రాంబాబు,వేదిక సభ్యులు అబ్దుల్ కరీం,చామకూరినర్సయ్య,ఆవుల నాగరాజు,కోటయ్య తదితరులు ఉన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించండి



నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రామకృష్ణాపురం సర్పంచ్ సిల్వేరు ఎల్లయ్య వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలితలు విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలన్నీ సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాల ఫలితంగానే వస్తున్నాయన్నారు. ముఖ్యంగా గ్రామ గ్రామాన మౌలిక వసతులు పెన్షన్లు ఉపాధి హామీ పనులన్నీ సీపీఐ(ఎం) చేసిన పోరాటాల ఫలితమైన అని పేర్కొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



చదువు అనేది అంగట్లో సరుకుగా మారిందని, రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నవి,వాటిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియ రాజు కోరారు. బుధవారం ఎస్ఎఫ్ఐ పోచంపల్లి మండల మహాసభ పరమేశ్వర్ అధ్యక్షతన పట్టణ నిర్వహించి అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన మెస్ కాస్మోటిక్ ఛార్జ్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేష్ సాయినాథ్ ,మాజీ జిల్లా కమిటీ సభ్యులు మంచర్ల మధు నాయకులు అజయ్ నందు ప్రసాద్ నరేష్ పాల్గొన్నారు.

భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను గెలిపించండి

- సాగునీటి కాలువలను ప్రాజెక్టులను పూర్తి చేయిస్తాను
- మూసీ కాలుష్యానికి ప్రత్యామ్నాయం గోదావరి జలాలు అందించడానికి పోరాటాలు కొనసాగిస్తాం
- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి .జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నడుపుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైనా కాలువ నిర్మాణం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయించి సాగు ,తాగు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీ అభ్యర్థి ఎండి. జహంగీర్ అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మూసి పరివాహక ప్రాంతంలో గతంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కొనుగోలుచేయకుండా బి గ్రేడ్ కొనుగోలు చేయడంతో సుమారు కోటి రూపాయలు ప్రతి పంట రైతు లునష్టపోయారన్నారు. గత పాలకులు ప్రాజెక్టులు నిర్వీర్యం చేశారన్నారు. బస్వాపురం గంధమల్ల పూర్తికాలేదన్నారు. మూసి ప్రక్షాలన చేయాలంటే సుమారు 58 వేల కోట్ల ఖర్చవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి కోట్లు బడ్జెట్ పెట్టి పనులు చేయలేని పరిస్థితి ఉందన్నారు. జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం శివారెడ్డి గూడెం దంతూరు బ్రిడ్జి నిర్మాణం నత్తనడకలో నిలిచిపోయాయన్నారు. పోచంపల్లి పర్యాటక ప్రాంతం కావడంతో స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంటనే 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు 24 గంటల వైద్యం అందించే విధంగా డాక్టర్లను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ నేరలేదన్నారు . మూసి కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి గోదావరి జలాలు తాగు, సాగు నీరు అందించాలన్నారు. మూసీ కాలుష్యం వల్ల దాదాపు 75 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక రకాల వ్యాధులతో కిడ్నీ సంబంధిత చర్మవ్యాధులతో ప్రజలు మూసి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీల నుండి వెలువడే రసాయనాలు ఎలాంటి అనుమతులు లేకుండా మూసి కాలువలో కలపడం వల్ల మరింత కలుషితమై కాలుష్యం పెరుగుతుందని దీనిని పాలక ప్రభుత్వాలు నివారించలేకపోయాయనిఆవేదన వ్యక్తం చేశారు మూసి పరివాహక ప్రాంతంలో 60 వేల ఎకరాలలో పంటలు పండుతున్నాయి అని అవి పూర్తిగా కలుషితమై పోయాయన్నారు. గోదావరి జలాలు బస్వాపురం వరకు రావడంతో బీబీనగర్ నుండి మూసి పరివాహక ప్రాంతంలోని ఆయకట్టుకు గోదావరి జలాలను ఉపయోగం లోకి తీసుకువచ్చి చెరువులను నింపాలని కృష్ణా జలాలను ఉదయ సముద్రం నుండి మూసి పరివాహక ప్రాంతానికి మళ్ళించి ఆయకట్టున ఉన్న 60 వేల ఎకరాలకు 300 చెరువులకు పరిశుద్ధమైన నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రాజెక్టులు వేగం కావడానికి మా పోరాటాలు చేస్తామన్నారు. అందుకే ఉద్యమ పార్టీగా ప్రజలలో మమేకంగా పనిచేస్తున్న మమ్ములను పార్లమెంటుకు పంపాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ కేంద్రం నుంచి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్లమెంటుగా అభ్యర్థులుగా ఉన్న ఏ ప్రజల్లో మమేకమైన పని చేశారని ఎన్ని ఉద్యమంలో పాలుపంచుకుంటారని డబ్బు రాజకీయాలే వాళ్లను నడిపిస్తున్నాయని డబ్బు రాజకీయాలను శాసిస్తుందన్నారు. అందుకే ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న డబ్బు రాజకీయాలను తిరస్కరించాలని అవకాశవాదులను ఎన్నికలో ఓడించాలని కమ్యూనిస్టుల అవసరం పార్లమెంటులో ఉందని పోరాడే వారికి ఆయుధం ఇవ్వాలని కమ్యూనిస్టుల నిజాయితీని గుర్తించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ , బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి ప్రజల లింగారెడ్డి ,మండల కార్యవర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి ,ప్రసాదం విష్ణు ,మంచాల మధు ,నాయకులుపాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి



ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన 566 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కె జెండగే తెలిపారు. మంగళవారంకలెక్టరేటు వీడియా కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఈవీఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని 257 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంగా 321 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా 359 వివిప్యాట్లు కేటాయించబడినట్లు తెలిపారు. ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని 309 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంగా 386 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా 432 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించినట్లు వివరించారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, కాంగ్రెస్ నుండి కూర వెంకటేష్, కె.గణేశ్, బీజేపీ నుండి ఉడుత భాస్కర్, ఎన్.రాజు చారి, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరచారి, జిల్లా ఈడీఎం సాయికుమార్, డిప్యూటీ తహశీలుదారు సురేష్, శ్రీకాంత్, ప్రశాంత్, రమేశ్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ రూమ్ ఏర్పాట్ల పనులను బుధవారం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ పరిశీలించారు. ఆయన వెంట భువనగిరి డివిజన్ పంచాయతీరాజ్ ఇంజనీరు గిరిధర్, సర్వే ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టరు మధుసూదన్ ఉన్నారు.

5న సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

- ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-వలిగొండ



ఈనెల 5న భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కోరారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ఎంపీగా పోటీ చేస్తున్నారన్నారు దీనిలో భాగంగా భువనగిరి నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ వహాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్కూరి రామచందర్,కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఏపీఎం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-అడ్డగూడూరు

అడ్డగూడూరు మండల వ్యాప్తంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం డి.రేపాక,ధర్మారం, కోటమర్తి,చౌళ్లరామారం గ్రామాలలో వరి ధాన్యం ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని సులువుగా ఐకెపి సెంటర్లలో ఎలాంటి మధ్యర్తిత్వం లేకుండా దళారుల చేతిలో మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను ఏ గ్రేడ్రూ/2203,బి గ్రేడ్ రూ/2183. ధరలకు ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీ.సీ లు చెడే యాదయ్య,ప్రసాద్ మండల సంఘబంధ అధ్యక్షురాలు కల్పన,ఆయా గ్రామాల సంఘ బంధ గ్రామ అధ్యక్షురాళ్లు,సభ్యులు అఫిజ,బైరు మచ్చమ్మ, జ్యోతి,స్వప్న,సంధ్య,దీప్తి,స్వప్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య జయంతి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య గారి 97వ జయంతి సందర్భంగా బుధశారం పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట విరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ పాల్గొని ఘనంగా పులమల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆయన ఉద్యమ త్యాగాన్ని కొనేయాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడు ప్రాణాలు వదిలిన దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జడ్పిటిసి సబ్బురు బీరు మల్లయ్య, రాష్ట నాయకులు తొట్ల స్వామి యాదవ్, వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత రాములు,కురుమ సంఘం జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్,దొంకే బాలకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, వడిచెర్ల కృష్ణ యాదవ్, జన్నే వెన్నెల, కంకల కిష్టయ్య, కొడరి వెంకటేష్ యాదవ్,మంగ వెంకటేష్, కాంచనపల్లి నర్సింగరావు,బతక అశోక్ యాదవ్,శ్రీరాం శరత్ యాదవ్,బాషా,తెల్జురి రాజశేఖర్ యాదవ్, పాల్గొన్నారు

ఆలేరుటౌను : ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం, ఆలేరు మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతిని విగ్రహానికి పూలమాలలు వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు పూరపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, మండల కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలుక మాట్లాడుతూ17 ఏళ్ల చిరుప్రయంలోనే గడీల పాలనకు వ్యతిరేకంగా నిజాం రక్కసి మూకలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఘన చరిత్ర దొడ్డి కొమురయ్యదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగిడి శ్రీశైలం, మండల కురుమసంఘం సోషల్ మీడియా కన్వీనర్ బందెల విష్ణుమూర్తి, కొన్నే మల్లేష్ ,మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు, బందెల సుభాష్, మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, జరన్నే బిక్షపతి, ఇకిరి సహదేవ్, కూళ్ల రామ నరసయ్య, చిమ్మి అబ్బ సాయిలు, చిన్నం యాదగిరి, జూకంటి చిన్నఉప్పలయ్య, నంద గంగేష్ ,జూకంటి కిష్టయ్య, ఆలేరు పెద్ద కురుమ ఎగిడి శ్రీనివాస్, ఎగిడి ఉప్పలయ్య,పేరపు శ్రీశైలం, కరికే మల్లేష్, చిమ్మి శివ మల్లు , బోడ మహేష్, బీద నీ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజపేట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 97వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని గాంధీ కూడలి వద్ద కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నైజాములకు, దేశ్ముకులకు, దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపించిన తెగువ ఆయన చరిత్ర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అడాహక్ కమిటీ నేతలు వస్పరి సుధాకర్, గౌర బక్కయ్య, చీర మహిపాల్, రేగు సిద్ధులు, అఖిలపక్ష నేతలు నెమిల మహేందర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, చిగుళ్ల లింగం, కేదారి గౌడ్ కురుమ సంఘం నాయకులు, రేగు శ్రీశైలం,కాకల్ల ఉపేందర్, బాల్ద శ్రీకాంత్ ,కాకల్ల భరత్, కాకల్ల ఉపేందర్, దయ్యాల శ్రీనివాస్, జన్నె సిద్దులు, మాపుభాస్కర్, గుంటి యాదగిరి, నాకీర్త సిద్దులు, గుంటి వెంకటేష్, బయన్న, జట్ట రవి, మంగ కృష్ణ, బుగ్గ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి...

కూలీలు తవ్విన మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్

- చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు గ్రామస్తుల ఫిర్యాదు
- పట్టనట్టుగా ఉంటున్న అధికారులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని కంకణాల మూడం గ్రామానికి చెందిన తాడిచెరువు పూడిక మట్టిని గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కూలీల చేత తవ్వించి ట్రాక్టర్ల ద్వారా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ చట్టం కింద ఈ చెరువులో పేరుకపోయిన పూడికను గత వారం రోజుల నుంచి 70 నుంచి 80 మంది కూలీలు మట్టిని తవ్వుతున్నారు. తవ్విన మట్టిని భూసారం పెంచుకునేందుకు చెరువు కింద సాగు చేసుకుంటున్న రైతుల పొలాల్లో పోయాలనే నిబంధన ఉన్నప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ ఇటుక బట్టి యజమానులతో కుమ్మక్కై బంక మట్టిని ఇటిక తయారీ కోసం మట్టిని తరలిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ఉపాధి హామీ మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ దే ఇస్తారాజ్యమైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఉపాధి హామీ చట్టం కింద తీసిన చెరువుల పూడిక మట్టిని తీసుకుపోయే ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులు తీసుకొని ట్రాక్టర్ ఖర్చు భరించే విధంగా చూడాల్సిన ఉపాధి హామీ అధికారులు ఇటుక బట్టి యజమానులతో కుమ్మక్కైనట్లు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే సుమారుగా 70 నుంచి 80 ట్రాక్టర్ల బంక మట్టి సమీపంలోని ఇటుక బట్టే యజమానులకు తరలించినట్టు గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.దీంతో రైతులకు తీవ్ర నష్టం కలగడమే కాకుండా కూలీలకు పని భారం పెరుగుతుందన్నారు.కూలీలను బెదిరించి రోజు చేయాల్సిన పని కటే అదనంగా మట్టి పోగేస్తున్నట్లు కూలీలు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓ పై చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో జరుపుల విజయ్ తో పటు మరి కొంతమంది ఉన్నారు.

రైతుల దరఖాస్తులు తీసుకోవాలని చెప్పినా ఫీల్డ్ అసిస్టెంట్ వినడం లేదు
పంచాయతీ కార్యదర్శి సుభాష్ కంకణాలగూడెం

చెరువు పూడిక మట్టిని తీసుకునేందుకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ వినకుండా ఇటుక బట్టి యజమానులకు తరలిస్తున్నారు.రెండేళ్ల కింద తీర్మానం చేసిన చెరువు పూడిక తీసే పనిని ఇప్పుడు చేయిస్తున్నారు. కూలీలకు ఉపాధి కల్పించడం మంచిదే అయినప్పటికీ రైతులకు పోవాల్సిన మట్టిని ఇటుకబట్టిలకు తరలించవద్దని చెప్పినా వినకుండా తీయిస్తున్నాడు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి కృషిచేయాలి

- ఇటికాల చిరంజీవి

నవతెలంగాణ-అడ్డగూడూరు

పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి నాలుగు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలిపించాలని కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు ఎన్నో ఉద్యమాలలో పోలీసుల చేతులు లాటి దెబ్బలు తిన్న ఉద్యమకారుడు, నేడు కాంగ్రెస్ పార్టీ వారిని గుర్తించి వారికి భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దగ్గర అనుచరులుగా ముద్ర వేసుకొని కోమటిరెడ్డి బ్రదర్స్ అండదండలతో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ సోనియా జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరినీ కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలంలో ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతుంటే అందుకు విరుద్ధంగా, ఆలేరు మండలం షర్ఫనపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ హైదరాబాదులో బుధవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ నాయకులకు షాకిచ్చారు. తాజా మాజీ సర్పంచ్ సిరిగిరి అనిత సాగర్ కి ఘన స్వాగతం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గలగాని మల్లేశం, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సైబర్ సేఫ్టీ, సైబర్ అంబాసిడర్లుగా నలుగురు విద్యార్థులకు గుర్తింపు

నవ తెలంగాణ- రాజాపేట

మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తత పై ఐదు రోజుల శిక్షణలో పాల్గొని సైబర్ అంబాసిడర్లుగా గుర్తింపు పొందారు .తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ఆన్లైన్ శిక్షణ ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిక చేయబడిన పాఠశాల విద్యార్థులకు సైబర్ భద్రత నిపుణుడు రక్షిత్ టాండన్ మార్గదర్శకంలో ఆన్లైన్ శిక్షణ నెమిల విద్యార్థులకు ఇచ్చారు . సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పించుకొను మార్గాలు, మహిళలపై సైబర్ వేధింపులు నిరోధానికి ఆరు నుండి పది తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నెమిల పాఠశాల నుండి శిక్షణ పొందిన మన్నె శ్రీవాణి ,వేముల భవ్య శ్రీ ,మద్రి శైలజ, పిడిశెట్టి చైతన్యలకు సర్టిఫికెట్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజాపేట ఎస్సై శ్రీ సుధాకర్ రెడ్డి ఎ.ఎస్.ఐ మైసయ్య విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, ప్రసూనకుమారి ,మల్లేష్, , పి.సి.వెంకటేష్ , హెచ్.జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏక్రీవంగా ఎన్నికైన జూకంటి రవీందర్‌ని వారి కార్యాలయంలో శాలువాతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా, ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, మండల అధ్యక్షులు చింత కింది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సొంటెం సోమన్న వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ సొంటెం సోమన్న వర్ధంతి పురస్కరించుకొని,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బుధవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " మొబైల్ మెడికేర్ యూనిట్ "కార్యక్రమంలో భాగంగా, 60 ఏళ్ళ పైబడ్డ పెద్దలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం సేవలు అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 95 మందికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ఉపేందర్ రావు, దన,లావణ్య, వివేక్,జయ సిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-భువనగిరి

వయసు 70 ఏళ్లకు పైగానే ఉంటారు. కానీ వాళ్ళు ఒకప్పటి 57 ఏళ్ల కింద విద్యార్థులు. ప్రభుత్వ హయ్యర్ సెకండరీ స్కూల్ 1967 - 68 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. భువనగిరి పట్టణం లోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఘనంగా బుధవారం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో పదవీ విరమణ పొందిన వారు , వ్యాపార వాణిజ్యము , కూలి పని చేసి జీవనం గ్రహించిన వారు ఈ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఒక అబ్బురపరిచే విషయమైతే తమ గురువులను సన్మానించడం మాటల్లో చెప్పలేని జ్ఞాపకాలు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు పి.యాదగిరి,మల్లేశం , రఘునాథ్ శర్మ సి హెచ్ కృష్ణమాచారి, బ్రహ్మయ్యకి విద్యార్థులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం నరసింహారెడ్డి, ఆర్ నరసింహ రెడ్డి, సుధాకర్ సాధినేని దశరథ్, బిక్షపతి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

యాదగిరి రెడ్డికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో రాజనీతి శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఈదులకంటి యాదగిరి రెడ్డికి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా బుధవారం స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానంచేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాసులు, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డా. బి. వెంకటేశ్వర్లు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ప్రసన్న కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు , అధ్యాపకులు డా.ఎస్.యాదగిరి,డా. కృష్ణ కౌండిన్య, డా. లక్ష్మన్ గౌడ్, డా. ఎన్. వేణు,శ్రీనివాస్ రెడ్డి, డా. నాగరాజు, డా.ప్రవీణ్ కుమార్ రెడ్డి, లవేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నారాయణ రావు, డా. వెల్దండి శ్రీధర్, శ్రీనాద్ పటేల్, శివ రాణి,నర్సింహ, గంజి శ్రీనివాస్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఏప్రిల్ 04. 2024 | www.navatelangana.com

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ జూనియర్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

2024-25 విద్యా సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న కార్పొరేట్ జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలు రాకముందే నిబంధనలకు విరుద్ధంగా అప్పుడే కార్పొరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



నవతెలంగాణ- చిట్యాల టౌన్

నిరుపేద కుటుంబానికి చెందిన నల్లగొండ పెంటమ్మ బుధవారం మృతిచెందగా ఆమె అంత్యక్రియలు జరపడం కోసం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు సూచన మేరకు చిట్యాల ఆర్యవైశ్య సంఘం 40 వేల రూపాయలు ఆర్థిక సాయం పెంటమ్మ కుటుంబానికి చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు పందిరి గీత, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేరట్ పల్లి హనుమంతు, రంగా వెంకటేశ్వర్లు ,వేలుపల్లి వెంకటేశ్వర్లు ,ఇమ్మడి వెంకన్న ,పందిరి రమేష్, సత్యనారాయణ, కలకుంట్ల రవి ,వనమా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు ఇస్తారా..?డీడీ డబ్బులు చెల్లిస్తారా..!

- రెండో విడత గొర్రెల కోసం లబ్దిదారుల నిరీక్షణ
- డీడీలు వాపస్ ఇవ్వాలంటున్న లబ్దిదారులు
- ఎన్నికలు పూర్తయిన తర్వాతే పథకంపై స్పష్టత వచ్చే అవకాశం
- రెండో విడతలో యూనిట్ విలువ రూ.1.75 లక్షలు
- లబ్దిదారుడి వాటాధనం రూ.43,750,రెండో విడతలో లబ్ధిదారులఎంపిక 17,652
- డీడీలు చెల్లించిన వారు 3,185,గొర్రెలు అందుకున్నవారు 976



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా గొల్ల,కురుమలను ఆర్థికంగా ఆదుకునేందుకు గత ప్రభుత్వం రాయితీపై గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గొర్రెల పథకంపై నీలినీడలు ఏర్పడ్డాయి.రాయితీ గొర్రెల పథకం ద్వారా యూనిట్లు పొందేందుకు కొంతమంది గొల్ల, కురుమలు అప్పట్లో అప్పుచేసి మరీ డీడీలు కట్టారు. ప్రస్తుతం పథకం మనుగడలో లేక ప్రశ్నార్థకంగా మారడంతో అప్పు మరింత పెరిగిపోతుందని,డీడీలు వాపస్ ఇవ్వాలని లబ్ధిదారులు అడుగుతున్నారు.

రెండు విడతల్లో పంపిణీ నిర్ణయం..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 ఏప్రిల్ 4న 75 శాతం రాయితీపై రెండు విడతలుగా గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించింది.దీంతో మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ,తహసీల్దార్,పశు వైద్యాధికారి సభ్యుల ఉన్నారు.వారు గొర్రెల పంపిణీని డ్రా పద్ధతిన లబ్దిదారులను ఎంపిక చేశారు.జిల్లాలో 280 సొసైటీల్లో 44,943 మంది సభ్యులుగా ఉన్నారు. వారిలో 35,335 మందిని అధికారులు లబ్దిదారులుగా ఎంపిక చేశారు. మొదటి విడతలో లక్కీ డ్రాప్ ద్వారా 17,229 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. ఒక యూనిట్ ధర వచ్చి రూ.1,25,000 ఉండగా అందులో 25 శాతం అంటే రూ.31,250 లబ్దిదారుల నుంచి తీసుకోగా ఆ పథకం చివరికి వచ్చేసరికి 1,75000 లకు చేరింది దీంట్లో కూడా 25 శాతం చొప్పున రూ.43,750తీసుకొని(20 గొర్రెలు, ఒక పొట్టేలును) ఒక్కో లబ్దిదారుడికి అందించేవారు.ఆ తర్వాత కరోనా ప్రభావం,ఇతర కారణాలతో ఈ పథకం ముందుకు సాగలేదు.తర్వాత ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రభుత్వం రెండో విడతకు కొత్త విధి విధానాలు ఖరారు చేసింది.అందులో భాగంగా లబ్దిదారుల నుంచి ప్రభుత్వం డీడీలు తీసుకుంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో 976 మంది లబ్దిదారులకు రాయితీ గొర్రెలు పంపిణీ చేసింది.తొలివిడత మాదిరిగా అందరికీ గొర్రెలు ఇస్తారని ఆశపడిన లబ్దిదారులు అప్పు తీసుకొచ్చి మరీ డీడీలు చెల్లం బారులు తీరారు.అయితే అప్పులకు వడ్డీ పెరుగుతూ వస్తోంది.కానీ,రాయితీ గొర్రెలు అందలేదు.

మా డీడీలు మాకు వాపస్ ఇవ్వాలి..

తొలి విడతలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, రెండో విడతలో పారదర్శకంగా చేపడుతామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండో విడతలో 18,205 మంది లబ్దిదారులను ఎంపిక చేయగా.. జిల్లావ్యాప్తంగా 20,473 మంది లబ్దిదారులు డీడీలు చెల్లించారు.ఇందులో 976 మంది లబ్దిదారులకు గొర్రెలు కూడా పంపిణీ చేశారు.ఎన్నికలు జరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాయితీ గొర్రెల పథకం ఆమలుపై స్పష్టత లేకుండా పోయింది.గొర్రెలపథకంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వస్తుండడం, కొంతమంది అధికారులపై వేటు పడడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.తాము కట్టిన డీడీలు వాపస్ ఇవ్వాలని జిల్లాలో ఇప్పటికే చాలా మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఎన్నికలు పూర్తయిన తర్వాతే ఈ పథకంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పంపిణీ చేయడంలో అన్ని అక్రమాలే..

తొలివిడత గొర్రెల పంపిణీపై కాంగ్రెస్‌విచారణ చేపట్టి అక్రమాలు చోటు చేసుకున్నట్లు తేల్చిచెప్పింది.తొలివిడతలో ఒక్కో యూనిట్ ఖరీదు రూ.1.25 లక్షలు కాగా లబ్దిదారులు తన వాటాగా రూ.31,250 చెల్లించారు.మిగితా సొమ్ము ప్రభుత్వం రాయితీ కింద ఇచ్చింది.పశుసంవర్ధక శాఖ అధికారులు కర్నాటక, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్రల నుంచి గొర్రెలను కొనుగోలు చేసి లబ్దిదారులకు అందజేశారు.అదే సమయంలో గొర్రెలు అందుబాటులో లేకపోవడంతో రీసైక్లింగ్ జరిగినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై కాంగ్రెస్ చేసిన నివేదికలో తేలింది. గతంలో ఇచ్చిన రాయితీ గొర్రెల పంపిణీపై నివేదిక ఆధారంగా విచారణ చేపడితే అక్రమాలు బయటపడే అవకాశం ఉందని గొల్ల,కురుమ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ నుండి ఆదేశాలు రాలేదు

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎ.కుమారస్వామి

గొర్రెల యూనిట్ల కోసం డీడీలు కట్టిన లబ్దిదారులకు డీడీలు వాపస్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. జిల్లాలో డీడీలు కట్టిన వారి వివరాలు, ఇప్పటి వరకు గొర్రెలు అందజేసిన లబ్ధిదారుల వివరాలు ఉన్నతాధికారులకు అందజేశాం.డీడీలు వాపస్ ఇవ్వాలని లబ్దిదారులు కోరుతున్నారు.వారి వివరాలను ఉన్నతాదికారులకు అందజేశాం .ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే వాటిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

గొర్రెల పెంపకందారులు జమ చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలి

జీఎంపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మట్టిపల్లి సైదులు



సూర్యాపేట జిల్లాలో అనేక మంది గొర్ల మేకల పెంపకందారులు గోర్లు వస్తాయని ఆశతో డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా గత ప్రభుత్వం గొర్రెల మేకలపెంపకందారులకు గొర్రెలు పంపిణీ చేయలేదు.రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెల మేకల పెంపకందారుల డబ్బులను వెంటనే వడ్డీతో సహా చెల్లించాలి.అనేకమంది వడ్డీకి తీసుకొని వచ్చి మరికొందరు భార్యల పుస్తెలతాడులను బ్యాంకులో తాకట్టు పెట్టుకుని గొర్రెల పంపిణీ కోసం డీడీలు తీశారని అన్నారు.కొద్ది రోజులు ఆలస్యం అయితే అసలు వడ్డీ కలిపి బంగారం మొత్తం కూలిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

గొర్రెలు,మేకలపెంపకందారులను ఆదుకోవాలి

జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి



గొర్రెలు, మేకలపెంపకందారులు డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా గత బీఆర్ఎస్, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టించుకోకపోవడం మూలంగా గొర్రెలు మేకలపెంపకందారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయలేదు, తీర ఈ ప్రభుత్వమైనా ఏమైనా సహాయం చేస్తదేమోనని ఆశతో ఉన్న పెంపకందారులకు నిరాశే మిగిలింది.ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించి డీడీలు కట్టిన వారికి వెంటనే డబ్బులు ఇప్పించాలని కోరుతున్నాం.

గుడిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

- రూ.3,50,000 విలువ గల 3.462 కేజీల వెండి ఆభరణాలు, 4 గ్రాముల బంగారు ఆభరణాలు, 41 వేల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ చందాన దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

దేవుడికే శఠగోపం పెట్టి ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.గత కొద్ది రోజుల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు ఐకాన్ ఆస్పత్రి వాచ్మెన్ కమ్మంపాటి బుచయ్య 53 తాను దొంగతనం చేసిన ఆబరణాలు తీసుకొని చండూర్ మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా బుధవారం చండూర్ మండలం పరిధిలోని కస్తాల ఎక్స్ రోడ్ వద్ద చండూర్ ఎస్ఐ సురేష్ తన సిబ్బంది తో వెహికల్ చెకింగ్ చేస్తున్నారు. ఆసమయంలో అనుమానాస్పదంగా కనిపించిన కమ్మంపాటి బుచయ్య ను ఆపి తనికి చేయగా స్వామి వారి ఆబరణాలు కనిపించాయి. అట్టి ఆబరణాలు గురుంచి పోలీసులు విచారణ చేయగా తాను చేసిన నేరం అంగికరించి చండూర్ మండలంలోని సంతాన సుబ్రమణ్య స్వామి గుడి వద్ద దొంగతనం చేసిన ఆబరణాలు అని ఒప్పుకున్నాడు. అంతకు ముందు చేసిన ఉడుతలపల్లీ గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో, తెరాట్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గాంధే చేన్నకేశ్వర స్వామి గుడిలో, మునుగోడులో కనకదుర్గమ్మ గుడి, నల్గొండటౌన్‌లో గంధ వారిగూడెంలో ఉన్న కనకదుర్గమ్మ గుడి, కతాల్‌గూడాలోని ఆంజనేయ స్వామి గుడిలో చేసిన దొంగతనాలను ఒప్పుకొన్నాడు. దొంగతనం చేసిన కొన్ని ఆభరణాలు అతను కిరాయి కి ఉంటున్న ఇంట్లో దాచడని, మరి కొనింటిని కూరెల్ల సత్యనారాయణ కు అమ్మినట్టుగా ఒప్పుకున్నాడు. వీరి వద్ద నుండి 3.462 కిలోల వెండి ఆబరణాలు, 4 గ్రామలు బంగారం, 41 వేల రూపాయలు నగదు, అట్టి మొత్తం విలువ 3,50,000, మోటార్ సైకిల్, ఇనుప రాడు, సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నామన్నారు. ఈ కేసును నల్లగొండ డిఎస్పీ కె,శివరాంరెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన చండూర్ సిఐ, వెంకటయ్య సిసిఎస్ సిఐ మహా లక్ష్మయ్య, చండూర్ ఎస్ఐ సురేశ్, ఐటిసి కోర్ సిబ్బంది, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

సాగర్ నీటిని అక్రమంగా వాడితే చర్యలు

- కలెక్టర్ వెంకట్రావు



నవతెలంగాణ-నేరేడుచర్ల

మంచినీటి అవసరాల నిమిత్తం విడుదల చేస్తున్న సాగర్ నీటిని అక్రమంగా ఎవరైనా వాడితే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.నేరేడుచర్ల మండలం దాసారం గ్రామం దగ్గర నాగార్జునసాగర్ ఎడమకాలువ నీటి ప్రవాహాన్ని అడిషనల్ ఎస్పీ నాగార్జునతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచినీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తున్నామని,మధ్యలో ఆటంకాలు కలిగించకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

5న సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ సమావేశం



- రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 5వ తేదీన భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ గెలుపు కోసం నిర్వహిస్తున్న భువనగిరి నియోజకవర్గం సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆ పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి వారి ద్వారా డబ్బులు దండుకొని ఆ డబ్బుల ద్వారా ప్రజలనుండి ఓట్లు కొనుగోలు చేసి మరోసారి గద్దెనెక్కాలని చూస్తుందని విమర్శించారు. రాజ్యాంగ విలువలు పౌర హక్కులను కాలరాయాలను చూస్తూ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని తేవాలని కుట్రలు చేస్తున్నదన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని అదోగతు పాలు చేసిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ ప్రాంతము అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటి ప్రశ్నించి గొంతు పోరాడే నాయకుడు సిపిఎం అభ్యర్థి యండి.జహంగీర్ ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. భువనగిరిలో నిర్వహిస్తున్న సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ,జిల్లా కార్యదర్శి పార్లమెంటు అభ్యర్థి ఎండి.జహంగీర్ హాజరుకానున్నట్టు తెలిపారు.. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, వల్దాసు అంజయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల నాయకుడు ఎండి జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం



నవతెలంగాణ -భువనగిరి

తన జీవితాంతం పేద ప్రజల సమస్యల కోసం వారి హక్కుల సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాలను నడిపిన ప్రజా ఉద్యమ నాయకుడు భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ప్రజలంతా ఓటు వేసి గెలిపించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం. జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బొలగాని జయరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మోటకొండూరు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో ఆ పార్టీ శాఖ సమావేశం ఖాళీయ విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ దేశంలో మతతత్వ రాజకీయాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ప్రజల వ్యక్తిగత ఇష్టా ఇష్టాలను మతాలకు పార్టీలకు జత చేయడం ద్వారా లబ్ధి పొందాలని బీజేపీ చూస్తుందన్నారు. రాష్ట్రంలో పరిపాలన చేసిన బీఆర్ఎస్ కానీ కాంగ్రెస్ కానీ ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపలేకపోతున్నారని తెలిపారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన మారుమూలపల్లె పిట్టలగూడెం గ్రామంలోని సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని పాలకుల నిర్లక్ష్యానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. ఈ సందర్భంగా పిట్టలగూడెం గ్రామంలోని పార్టీ సభ్యులు ప్రజలు తమ మద్దతు మొత్తం ప్రజా ఉద్యమాలలో మమేకమైన సీపీఐ(ఎం) ఉంటుందని సుత్తి కొడవలినక్షత్రం గుర్తుకు ఓట్లు వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, పిట్టలగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కాలియా గోపాల్ నాయక్, కృష్ణ, మల్లేష్, సంధ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



- దండెంపల్లి సరోజ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు.బుధవారం నల్గొండ మండలం కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను సమస్యలనుఅడిగి తెలుసుకుకున్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నికున్నారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ సరైన కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని ఆరోపించారు. పని ప్రదేశాలలో టెంటు, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ పని ప్రదేశంలో ఉండాలని నిబంధనలు ఉన్న ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. కూలీలకు కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ పరమేష్, రామ్మోహన్, పబ్బిళ్ళ లింగమ్మ, ఎల్లమ్మ, సౌందర్య, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రేణుక, పుష్పలత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణ భవనానికి తాళం

- కరువు,అప్పును తెచ్చిందే బీఆర్ఎస్సే
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవనానికి తాళం వేసుకుంటారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు, అప్పులు తెచ్చిందే బీఆర్ఎస్సేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కరువు తెచ్చింది అనడం సిగ్గుచేటని కరువు ప్రకృతిలో భాగం అన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యపై విష ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు,వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కెసిఆర్ కు పదవి పోయిన తర్వాత ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు.ఫామ్ హౌస్‌ను వదిలి ప్రజల్లోకి వచ్చే అవకాశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కల్పించారన్నారు.ఎంతో అనుభవం ఉన్న కేసీఆర్ చిల్లర ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. విద్యుత్, మంచినీటి సమస్యతో ప్రజలు రోడ్ల మీదికి వచ్చిన దాఖలాలు ఎక్కడ లేవని, మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌లో, ఇంట్లో కరెంటు పోయిందేమోనన్నారు.పదవి పోయిన తర్వాత దిక్కు తోచని స్థితిలో మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. అధికారం కోల్పోయిన మూడు మాసాల్లో బీఆర్ఎస్ పేక మేడలా కూలిపోవడాన్ని చూస్తుంటే జాలేస్తుందన్నారు.అభ్యర్థుల టికెట్ కేటాయించిన తర్వాత పోటీ చేయమని పారిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ఎల్‌బీసీ ,డిండి లిఫ్టును పూర్తి చేసినట్లయితే నీటి కొరత రాకపోయేదన్నారు. జిల్లాను ఎడారిగా మార్చింది బీఆర్ఎస్ పార్టీ నాయకులదేనన్నారు.నల్లగొండ జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 14 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని, జిల్లాలో రెండు స్థానాలు కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, లచ్చిరామ్‌నాయక్, యువజన అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ శ్రీశైలంయాదవ్, లక్పతి నాయక్, పాలెంకనాయక్, నరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



- ఎంసీసీ పకడ్బందీగా నిర్వహణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్.లత తో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీయూలు 1500, సీయూలు 1500, అలాగే వీవీప్యాట్స్ 1680 మొత్తం 4680 ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో సీజింగ్ ను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లాలోని చెక్ పోస్టుల ద్వారా ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులు సీజింగ్ చేస్తున్నామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 24 వరకు అందరూ చేసుకోవాలని ముఖ్యంగా 85 సంవత్సరాలు పైబడిన అలాగే 40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి హోమ్ ఓటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జెడ్‌పీ సీఈఓ అప్పారావు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, డీఆర్డీఏ పీడీ మధుసూదన్ రాజు, ఆర్‌డీఓలు సూర్యాపేట వేణు మాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బీజేపీ నుండి అబిద్, బీఆర్ఎస్ నుండి సత్యనారాయణ, బీఎస్పీ నుండి స్టాలిన్ ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




వక్ఫ్‌బోర్డ్ భూమి ఆక్రమణ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ఫైర్ స్టేషన్ వెనుక ఉన్న వక్ఫ్ బోర్డ్ భూమి ఆక్రమణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీర్ల కొట్టంకు సంబంధించిన సర్వేనెంబర్ 639 విస్తీర్ణం 1,20 గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ గెజిట్‌గా నమోదై ఉన్నదని అదేవిధంగా సర్వే కమిషన్ రిపోర్ట్ కూడా నమోదైనదని వివరించారు. రెవెన్యూ రికార్డులో కూడా ఇనామ్‌ల్యాండ్‌గా పీర్ల కొట్టం ఉన్నదని దీనికి ఓఆర్‌సీ సర్టిఫికెట్ పీర్ల కొట్టం పేరు మీద ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇదిగాక గతంలో కూడా లోకాయుక్త ఆదేశాలతో 639 సర్వేనెంబర్ రెవెన్యూ ,వక్ఫ్ బోర్డు వారు సంయుక్తంగా సర్వే చేశారన్నారు.కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్‌లు సర్వే రిపోర్ట్ ప్రకారం 639 సర్వే నెంబర్‌ను వక్ఫ్ బోర్డుగా గుర్తించారన్నారు.కాగా గొట్టిగొర్ల సత్యనారాయణ అనే అతను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ క్రియేట్ చేసుకుని 30 గుంటలు భూమికి హైకోర్టు ద్వారా డాక్యుమెంట్ అమలు చేసుకోవడానికి ఉత్తర్వులు తెచ్చుకోవడం వక్ఫ్‌బోర్డ్‌కు వ్యతిరేకమని పేర్కొన్నారు. తెచ్చిన డాక్యుమెంట్‌కు పీర్ల కొట్టం సర్వేనెంబర్‌కు సంబంధం లేదని విమర్శించారు.వక్ఫ్‌భూములను అమ్మకూడదు.. కొనకూడదని చట్టం ఉండగా కొంతమంది అక్రమ కాగితాలను సృష్టిస్తూ భూములు ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు.దీనిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ వక్ఫ్‌బోర్డ్ సీఈవో,కలెక్టర్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రర్‌లకు ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ త్వరలో వినతిపత్రం అందజేస్తామన్నారు.

కూలీలు ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చండూరు

జాబ్ కార్డున్న ప్రతి కూలీ ఉపాధిహామీ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ శ్రీను సూచించారు. బుధవారం మండలంలోని ఉడతలపల్లి గ్రామపంచాయితీ పరిధిలో చెరువు పూడికతీత పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 రోజుల పాటు ఉపాధిహామీ కూలి పనులు ప్రతి ఒక్కరికి నూతనంగా లభించడం జరుగుతుందన్నారు. కొలతల ప్రకారం పనిచేస్తే ఈ ఆర్థిక సంవత్సరం, కూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుండి రూ.300 వరకు అనగా రూ.28 పెరిగిందన్నారు. చండూరు మండలంలో 9,715 మంది జాబ్ కార్డులోగాను 4,663 మంది ఉపాధిహామీ పనిని వినియోగించుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ ,మేట్స్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేటకు చెందిన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సట్టు తిరుమలేశ రజని కుమారుడు భరద్వాజ్ వివాహం మారుతి తో బుధవారం జరగగా ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని ఆశీర్వదించారు. జనగామలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ బసవరాజుసారయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, కల్లూరి రామచంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు కు చెందిన దుబ్బాక శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేరువేరుగా సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చవుగోని వెంకన్న, వంటేపాక అశ్విన్, గోలి నరేందర్, జానీ, వీరబాబు, రాజశేఖర్ వెంకటేష్, నక్షత్, సతీష్ పాల్గొన్నారు.

డేంజర్.. యమ డేంజర్..!

- మృత్యుకూపాలుగా జాతీయ రహదారులు
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయక జరుగుతున్న మరణాలు
- దడ పుట్టిస్తున్న నాయిన వానికుంట రోడ్డు, కొత్తగూడెం, చలకుర్తిఎక్స్ రోడ్డు, సమ్మక్క సారక్కఎక్స్ రోడ్డు
- ఇప్పటికి ఈ ప్రదేశాల్లో 20 మందికి పైగా మృతి
- వాహనాల వేగాన్ని నియంత్రణ చేయడం లో అధికారులు విఫలం



నవతెలంగాణ -పెద్దవూర

ట్రాఫిక్ పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా వాహనదారుల్లో మార్పులు రావడం లేదు. మితిమీరిన వేగం, చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కుటుంబాల్లో విషాదం నెలకొంటోంది. గత కొద్ది నెలలుగా మండలం లోని కోదాడ జడ్చర్ల హై వే రోడ్డు లోని నిడమానూరు మండలం వేంపాడు స్టేజీ వద్ద పెద్దవూర మండలం మల్లవానికుంట తండా కి చెందిన ఒకే కుటుంబంలో నలుగురు, ఇదేవిదంగా పెద్దవూర మండలం కొత్తగూడెం ఎక్స్ రోడ్డు వద్ద ఇప్పటికి 08 మంది,20 గొర్లు,నాగార్జున సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి పై చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద 04 గురు, నాయినవాణికుంట స్టేజీ వద్ద 03గురు అనేక ప్రమాదాలలో మృతి చెందారు.విశ్వనాథ్ జిన్నింగ్ మిల్లు సమీపంలో ఇప్పటికి 10 మంది వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందారు.

వారం రోజుల క్రితం..

నాగార్జున సాగర్, హైదరాబాద్ ప్రధాన రహదారి పై నాయినవాని కుంట స్టేజీ వద్ద గత వారం రోజుల క్రితం ట్రాక్టర్ ఢీ కొట్టడం తోఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఇవన్నీ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్లనే జరుగుతున్నాయని ప్రజలు చర్చించు కుంటున్నారు. అడ్డు అదుపులేని వాహనాలు స్పీడుగా వస్తుండడం వాటి వేగాలను అదుపు చేయలేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రదేశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించ వచ్చు. కార్లు, లారీలు, భారీ వెయిట్ తో వచ్చే వాహనాలు, రాత్రి వేళల్లో మట్టిటిప్పర్లు 100 నుంచి 120 కిలోమీటర్లు వేగం తో వస్తున్నాయి. కొన్ని కార్లు 130 కిలోమీటర్లు వేగంతో వెళుతున్నాయి. రాత్రి వేళల్లో ఇసుక ట్రాక్టర్లు అతి వేగంతో వెళ్తున్నాయి.వాహన దారులు ఎంత అప్రమత్తంగా వేగంగా నడుపుతున్న వాహనాలకు బలై పోతున్నారు. గత శుక్రవారం జరిగిన నాయినవానికుంట స్టేజీ వద్ద మృతి చెందిన ఇద్దరి విద్యార్థుల వయసు 18 ఏళ్ళు, ఇలా చెప్పాలంటే ఎంతో మంది వేగంగా వచ్చే వాహనాలు ఢీ కోని మధ్యలోనే తనువు చాలిస్తున్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు మండలంలో డేంజర్ జోన్లు నాయినవాని కుంట స్టేజీ కొత్త గూడెం ఎక్స్ రోడ్డు, పెద్దవూర ఎక్స్ రోడ్డు, చలకుర్తిఎక్స్ రోడ్డు, పెద్దవూర మండల కేంద్రం లోని గర్నెకుంట రహదారి స్కూల్ జోన్ వద్ద రంగులతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో ఉపయోగపడతాయని ప్రజలు కోరుతున్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లి దండ్రులు

ముఖ్యంగా కొంత మంది తల్లిదండ్రులు తమపిల్లలకు వాహనాలు ఇచ్చి పొలాలకు, వివిధ పనులమీద పంపిస్తున్నారు. తెలిసి తెలియక వేగంగా నడిపి రోడ్డు ప్రమాదంలకు గురై మృత్యు వాత పడుతున్నారు.18 సంవత్సరాలు పూర్తిగానిండితేనే అప్పుడే వారికి వాహనాలు ఇవ్వాలి.వారికి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాక మాత్రమే వాహనాలు ఇవ్వాలి కానీ తల్లి దండ్రులు ఆలా చేయకపోవడంతో ప్రమాదాలు కోని తెచ్చుకుంటున్నారు.

పిల్లలకు స్మార్టు ఫోన్లు ఇవ్వకూడదు

ఈనాటి సమాజం లో స్మార్టు ఫోన్ లేని కుటుంబ లేదు. ఒక కుటుంబం లో 5 నుంచి 10 ఫోన్లు వున్నాయి.పిల్లలకు స్మార్టు ఫోన్లు ఇచ్చి, బండి ఇచ్చి పనిమీద పంపితే తిరిగి ఇంటికి వచ్చే వరకు నమ్మకం లేదు. బండి తోలుతూ ఫోన్ మాట్లాడు కుంటూ ముందు వెనుక చూడకుండా ప్రమాదాలకు గురవుతున్నారు.స్మార్ట్ ఫోన్స్ ద్వారా పిల్లలు ఎక్కువగా నష్టపోతున్నారు. తల్లిదండ్రులు జాగ్రత్తపడి అవసరం ఉన్నవారికి స్మార్ట్ ఫోన్ కొనివ్వాలే తప్ప చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో ఫోన్ ఇవ్వకూడదు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే పోలీస్ వారు చర్యలు చేపడుతున్నఅప్పటికి ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి.హెల్మెట్ లేకుండా బైకు పై ప్రయాణం చేయడం,అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించక పోవడం తో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. వాహనాల వేగన్ని తగ్గించాలంటే స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ బంప్‌లు రహదారిపై ఏర్పాటు చేయాలి. నాయిన వాని కుంట స్టేజీ వద్దస్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ఉంటే ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు పోయి ఉండేవి కావు.అలాగే పెద్దవూర మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ముందు స్కూల్ జోన్ అక్కడ కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఉద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాలేరుతో రెండు జిల్లాలకు తాగునీరు సమస్య తీరుతుంది

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



తాగునీటి అవసరాల కోసమే నాగార్జునసాగర్ జలాలు విడుదల చేయడం జరిగిందని ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్లో జలాశయం డెడ్ స్టోరేజీకి చేరడంతో సాగర్ జలాలు విడుదల చేయడం జరిగిందని, పాలెరుతో రెండు జిల్లాలకు తాగునీటి సమస్య తీరుతుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.మండలపరిధిలోని అన్నారంబ్రిడ్జి, దోసపహాడ్ సాగర్ ఎడమకాలువలో విడుదలైన నీటిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రవహిస్తున్న సాగర్ నీటిని ఎవరు దుర్వినియోగం చేయకుండా జిల్లావ్యాప్తంగా 26 టీంలు ఏర్పాటు చేసి 150 మంది సిబ్బందిని 24 గంటలు కాపలా ఉంచామని తెలిపారు. పాలేరు జలాశయం నిండితే మరో మూడునెలల పాటు సూర్యాపేట జిల్లాలోని 393 ఆవాసాలకు 193 గ్రామపంచాయతీలు రెండు మునిసిపాలిటీలకు త్రాగునీటి ఎద్దడిని నివారించవచ్చన్నారు.ఎస్సారెస్పీ కాలువ కింద ఉన్న రైతులు ఎవరూ కూడా తమ మోటార్లను ఆన్ చేయవద్దని, మోటార్లకు ఉన్న కలెక్షన్లను రెండు రోజులపాటు తొలగించామన్నారు. రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎస్ఐ పెరికరవీందర్, ఆర్ఐ దైదస్వప్న, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలి.. వలసలు ఆపాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

ఉపాధి కల్పించి.. వలసలు ఆపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకుబ్ డిమాండ్ చేశారు. బుధవారం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మండలంలో 39 వేల 865 ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే సాగర్ నీళ్ల రాక రైతులు బోర్లు,బావులు కింద17,000 ఎకరాలు మాత్రమే నాటు పెట్టారని,అందులో 7000 ఎకరాలు ఎండిపోయి పదివేల ఎకరాలు మాత్రమే చేతికొచ్చిందన్నారు.చేతికొచ్చిన పంటకు కూడా కూలీల అవసరం లేకుండా యంత్రాల సహాయంతో పూర్తి చేయడం వలన కూలీలకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో కరువు పరిస్థితి నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్తున్నారని,తద్వారా రోడ్డు ప్రమాదాల్లో అర్థాంతరంగా మృత్యువాత పడుతున్నారన్నారు. గ్రామాల్లో ఉపాధిహామీ చట్టం కింద పనులు కల్పించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు.ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రతి కుటుంబానికి 20 కేజీల సన్న బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని కోరారు.అధికారంలోకి రాగానే సన్నబియ్యం ఇస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.అలాగే కేంద్రంలో 14 మంది ప్రధానమంత్రులు రూ.55 లక్షల కోట్లు అప్పు చేస్తే 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం 1125 కోట్లు అప్పు చేసి భారతదేశంలో ప్రతి ఒక్కరి పైన 1,50,000 రూపాయలు చొప్పున అప్పు వేస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనం వెలికితీసి ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తామని చెప్పి ఇంతవరకు జాడ లేదన్నారు.ఈ కార్యక్రమంలో సుజాత రోషమ్మ,గడ్డిరెడ్డి సునీత,పెంటయ్య, పందిరివీరారెడ్డి, పిచ్చిరెడ్డి, కోటసైదులు,ఏపూరి తిరుపయ్య, బండ్ల సైదులు, యాట ఉప్పమ్మ,ఏపూరి సోమమ్మ,సాలమ్మ, చిలక సరిత,నాగేలు,ముత్యాలమ్మ,గోడ కుమారి తదితరులు పాల్గొన్నారు.

'ఫర్టిలైజర్స్ షాపుల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి'



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విత్తన ఎరువు షాపుల నిర్వాహకులు అధికారులు సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఫర్టిలైజర్ షాపుల తనిఖీలలో భాగంగా బుధవారం కొండమల్లపల్లి పట్టణంలోని పలు విత్తన ఎరువుల షాపులలో ఈపాస్ యంత్రంలో గల ఎరువుల స్టాక్ వివరాలు గోదాములలో ఉన్న విత్తన ఎరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించారు.రాబోయే ఖరీఫ్ సాగుకు ముందుగానే ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు విత్తనాలు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.ఆయన వెంట ఏడీఏ ఆర్.శ్రీలక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి ఎస్.వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటు ఆక్సిజన్ లాంటిది

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజాస్వామ్యానికి ఓటు ఆక్సిజన్‌లాంటిదని చౌటుప్పల్ తహశీల్దార్ ఎస్.హరికృష్ణ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాక్ ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆయనతో పాటు మహాత్మాగాంధీ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మద్దిలేటితో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కును విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. మిగతా వారు ఓటు వేసే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్, ప్రిన్సిపాల్ పోలు విష్ణుకుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ కట్టెల లింగస్వామి, డైరెక్టర్లు వాలుగొండ శ్రీనివాస్, సిలివేరు దుర్గయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నెబోయిన నవీన్ కు నివాళులర్పించిన దైద రవీందర్

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణిగ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన నవీన్ యాదవ్ ఆకస్మికంగా మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ బుధవారం నవీన్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్ల వెంకటరెడ్డి, కక్కిరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నబోయిన జగన్ యాదవ్, గూడపూరి సైదులు, సురేష్, సతీష్, రాజు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూడాలి



నవతెలంగాణ-మద్దిరాల

గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా చూడాలని వైస్ ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎంపీటీసీల కోరం నిండా లేకపోవడంతో కొంత ఆలస్యమైనా నలుగురు ఎంపీటీసీలు రావడంతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీరు సమస్య లేకుండా గ్రామాల్లో చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ రాజేష్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కుతుండగా కింద పడి మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారులోచోటుచేసుకుంది.ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కుడకుడకు చెందిన బూర సోమయ్య (44) గీత కార్మికుడు బుధవారం ఉదయం రోజు మాదిరిగా కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కు తుండగా మధ్యలో మోకుజారి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు.అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు చూసి చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కొడుకు మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





గ్రామాల్లో నీటిసమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- డీపీఓ సురేశ్

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీపీఓ సురేష్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంతో పాటు, గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడంతోపాటు, తాగునీటి సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోపి, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ఆశా కార్యకర్త ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి బాబు పాల్గొన్నారు.



చాంపులాల్ జాతర వేలం పాటలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని పులితండాలో ఈనెల 25, 26 తేదీల్లో జరగనున్న శ్రీశ్రీశ్రీ చాంపులాల్‌స్వామి జాతరలో వివిధ రకాల దుకాణాల నిర్వహణకు హక్కుదారుల వేలం పాటలుబుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేటకు చెందిన నాగరాజు మిఠాయి విక్రయానికి రూ.64,500 దక్కించుకున్నారు.వరిపేలాలు అమ్ముకొనుటకు నాగరాజు రూ.30 వేలకు దక్కించుకున్నారు.తలనీలాల సేకరణకు గాను రూ.26 వేలకు జంపాలమల్లయ్య దక్కించుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు గాను రంగయ్య రూ.23,500 దక్కించుకున్నట్టు పంచాయతీ కార్యదర్శి స్రవంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకఅధికారి రాజశేఖర్ రావు, ఎంపీఓ గోపి, పంచాయతీ కార్యదర్శులు చలమయ్య ఆదినారాయణ పాల్గొన్నారు.



కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా బొడిగే వెంకటేశ్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యునిగా మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికీ చెందిన బొడిగే వెంకటేశ్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పకిర రాజేందర్ రెడ్డి, నకిరేకల్ అసెంబ్లీ జైంట్ కన్వీనర్ మాదూరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, రామన్నపేట మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు జంగిల్ సత్యనారాయణ, మిర్యాల రాజకుమార్ పాల్గొన్నారు.

అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్న నోములభగత్

- టీపీసీసీ కార్యదర్శి కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



అవగాహనారాహిత్యంతో మతిభ్రమించి మాజీ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ మాట్లాడుతున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాన ని టీపీసీసీ సెక్రెటరీ కర్నాటి లింగారెడ్డి అన్నారు.బుధవారం నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ.ఈ 19 క్వార్టర్స్ ఖాళీ చేయించడంలో రాజకీయ దురుద్దేశం కానే కాదన్నారు.కేవలం అధికారులు న్యాయబద్ధంగా చేసిన కార్యక్రమం అన్నారు.ఈఈ 19 క్వార్టర్స్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుగా అలర్ట్ అయిందని దానిలో కేవలం స్థానిక ఎమ్మెల్యే మాత్రమే విధులు నిర్వహించాలని,అది ఎవరి వ్యక్తిగత నివాసం కాదన్నారు.ఎమ్మెల్యే పదవి కాలం అయిపోయిన వెంటనే అట్టి క్యాంపు కార్యాలయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే విధుల నిర్వహణకు కార్యాలయాన్ని అప్పగించాలని కానీ మాజీ ఎమ్మెల్యే భరత్ కుమార్ ప్రభుత్వానికి విరుద్ధంగా తన పార్టీ కార్యకలాపాలకు కొనసాగిస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు.ఎన్ఎస్పీ అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసినా స్పందించకుండా అహంకారపూరితంగా ప్రవర్తిస్తూ ఖాళీ చేయకపోవడంతో ఆర్డీవో స్థాయి అధికారులు చట్టప్రకారం ఖాళీ చేయించారన్నారు.కానీ ఆయన కర్నాటి లింగారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి వారి నివాసాలలో ఏ విధంగా ఉంటున్నారని అడుగుతున్నారని, కానీ అతను తెలుసుకోవాల్సిన విషయం నాకు 1993 సంవత్సరం నుండి ప్రభుత్వంతో ప్రయివేట్ వ్యక్తిగా అలాట్మెంట్ ఉందన్నారు.తాను ఈ.ఈ 16క్వార్టర్‌లో నివాసం ఉంటున్నానని తెలిపారు. కానీ మాజీ ఎమ్మెల్యే భరత్‌కుమార్ క్యాంపు ఆఫీస్‌కి మాత్రమే అలాట్మెంట్ అయింది కానీ వ్యక్తిగతంగా అలాట్మెంట్ కాలేదని, దానికి సంబంధించిన అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు, సింగిల్ విండో చైర్మెన్ గుంటకల్ వెంకట్‌రెడ్డి,50 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగ్తానాయక్, వైస్‌చైర్మెన్, ప్రత్యేక సలహాదారుడు ఆదాసు విక్రం,3వ వార్డు కౌన్సిలర్ ప్రత్యేక సలహాదారుడు రమావత్ మోహన్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు ఉంగరాల శ్రీనివాస్,తుమ్మలపల్లి రంగారెడ్డి,పగడాల నాగరాజు, మోహన్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- డీఎస్పీ శ్రీనివాసరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల నందు సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్,తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని,వారి బారినుండి తప్పించుకోవాలంటే అవగాహన ఒక్కటే సరైన మార్గమన్నారు.విద్యార్థులు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు.ఎన్‌సీఆర్‌బీ పోర్టల్ నందు గాని రిజిస్టర్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ,తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు,సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు,మహేష్,మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం షాపులో చోరీ

- మూడు తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రంలోని తొర్రూర్ రోడ్‌లో గల శాంభవి జ్యువెలర్స్ షాపులో మంగళవారం సాయంత్రం దాదాపు 3 తులాల బంగారం చోరీ జరిగింది.సీసీ పుటేజీల ద్వారా దొరికిపోయిన ఇద్దరు మహిళలను పట్టుకొని బంగారం షాప్ యజమానులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా నందిగామ మండలం రామన్నపేట కు చెందిన ఇద్దరు మహిళలు మూడు నెలల కింద శాంభవి జ్యూవెల్లరీ షాప్‌లో చోరీ చేసి పారిపోయారు. ఈ విషయం సీసీ కెమెరాల్లో రికార్డు ప్రకారం నేడు ఇద్దరు మహిళలు షాపులోకి బంగారం విక్రయం చేస్తామంటూ షాప్‌లోకి వచ్చారు.షాప్ యజమాని తల్లోజు ప్రదీప్ సీసీపుటేజీ ద్వారా గుర్తుపట్టి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు.అందించిన వెంటనే వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.